# నిరుద్యోగులకు వరం.. బీసీ స్టడీ సర్కిల్

- 48 మందికి పోలీసు ఉద్యోగాలు
- పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ
- సద్వినియోగం చేసుకుంటున్న యువత



లైబ్రరీలో చదువుకుంటున్న నిరుద్యోగులు (ఫైల్)

ఆదిలాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాలకు పెద్దపీట వేస్తున్నది. రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసి పేద పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా ఇంగ్లిష్ మీడియం చదువులతో పాటు, పౌష్టికాహారం, క్రీడలు, ఇతర అంశాల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్నది. చదువుకున్న యువత ఉద్యోగాలు పొందేందుకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తున్నది. ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు చేసేందుకు వీలుగా ఐటీ రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నది. భారీగా ప్రభుత్వ ఉద్యోగాలకు భర్తీ చేస్తున్న ప్రభుత్వం నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించేలా వారికి చేయూతనందిస్తున్నది. గతంలో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడానికి హైదరాబాద్‌కు ప్రైవేటు కోచింగ్ సెంటర్ శిక్షణకు కోసం పేదలు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. ప్రభుత్వం స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయడంతో వారికి స్థానికంగా శిక్షణ లభిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ స్టడీ సర్కిళ్ల ద్వారా వారికి ఉచితంగా శిక్షణ అందజేస్తున్నది. యువతకు ఉచితంగా భోజన సౌకర్యం, స్టడీ మెటీరియల్, స్టైఫండ్ అందజేస్తున్నది. ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన నిరుద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న సాయంతో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ శిక్షణ పొందిన 235 మంది వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మూడ్రోజుల కిందట వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో 48 మంది ఎంపికయ్యారు.

### మెరుగైన శిక్షణ..

ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగులకు మెరుగైన శిక్షణ లభిస్తున్నది. ఇందులో 90 మంది పోలీసు కానిస్టేబుల్ శిక్షణ తీసుకోగా 48 మంది ఉద్యోగాలు సాధించారు. పోలీసు నియామక ప్రక్రియ ప్రిలిమ్స్, ఈవెంట్స్, మెయిన్స్‌లో శిక్షణ ఇచ్చారు. ప్రిలిమ్స్‌లో మూడు నెలలు, ఈవెంట్స్‌లో నెల రోజులు, మెయిన్స్‌లో మూడు నెలలపాటు నిరుద్యోగులు శిక్షణ పొందారు. పోటీ పరీక్షల్లో భాగంగా వివిధ విషయాలను నిపుణులు బోధిస్తారు. ఇక్కడ పరీక్షలు కోసం సిద్ధం కావడానికి పాలిటీ, ఎకానమీ, హిస్టరీ, జాగ్రఫీ, తెలంగాణ అంశాలు, అర్థమెటిక్ రీజనింగ్, జనరల్ ఇంగ్లిష్, కరెంట్ అఫైర్స్ లాంటి స్టడీ మెటీరియల్ ఉంటుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు 24 గంటల పాటు లైబ్రరీ, స్టడీ హాళ్లు అందుబాటులో ఉంటాయి. క్లాస్, వీక్లీ ఎగ్జామ్స్, గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహిస్తారు. స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న నిరుద్యోగులకు ఉచితంగా భోజనం సౌకర్యం కల్పించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించారు. చేశారు. మున్సిపాలిటీ అధ్వర్యంలో స్టడీ హాల్ సామగ్రి, పుస్తకాలు సమకూర్చారు.

### మొదటి స్థానంలో నిలిచినం..



బీసీ స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చాం. రాష్ట్రంలో ఇక్కడ నుంచే ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. 90 మంది శిక్షణ తీసుకుంటే 48 మంది ఉద్యోగాలు సాధించారు. స్టడీ సర్కిల్‌లో అన్ని రకాల పోటీ పరీక్షలకు మెరుగైన శిక్షణ అందిస్తున్నాం. వివిధ అంశాల్లో నిపుణులైన అధ్యాపకుల చేత శిక్షణ, నమూనా పరీక్షలు, లైబ్రరీ, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్టడీ హాల్ సౌకర్యం ఉంటుంది. యువతకు పలు అంశాల్లో సలహాలు, సూచలను అందజేస్తాం.

**- ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్, ఆదిలాబాద్**

### శిక్షణతోనే ఉద్యోగం సాధించిన..



నేను ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో పోలీసు ఉద్యోగానికి శిక్షణ తీసుకొని టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాను. మాది వ్యవసాయ కు టుంబం, మా అమ్మ వ్యవసాయం చేస్తూ న న్ను చదివించింది. డిగ్రీ వరకు చదువుకుని పోలీసు ఉద్యోగం కో సం ప్రిపేర్ అయ్యాను. శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ ఉద్యోగం రావడానికి ఎంతో ఉప యోగపడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టడీ సర్కిళ్లు పేద విద్యా ర్థులకు వరంగా చెప్పవచ్చు.

**- ఏ. పోశెట్టి, ఎంపికైన అభ్యర్థి, కన్నుట్ట, బోథ్ మండలం**

### స్టడీ సర్కిల్‌లో అన్నిరకాల సౌకర్యాలు..



నేను సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగులకు చదువుకునేందుకు అన్ని రకాల సౌ కర్యాలు ఉన్నాయి. యువత చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఉంది. వివిధ అంశాలను బోధించడంతో పాటు ఇక్క డి స్టడీ మెటీరియల్, లైబ్రరీ, స్టడీ హాల్ సౌకర్యవంతంగా ఉన్నాయి. నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించేందుకు ఇలాంటి స్టడీ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంది.

**- ప్రవీణ్, ఎంపికైన అభ్యర్థి, ఆదిలాబాద్**

### పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం..



నేను డిగ్రీ వరకు చదువుకొని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ప్రిపేర్ అయ్యాను. గతంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ లాంటి పట్టణాలకు పోయి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేంది. ఇప్పుడు యువత స్టడీ సర్కిళ్లల్లో శిక్షణ తీసుకుంటూ ఉద్యోగాలు సాధిస్తున్నారు. నేను మూడు నెలల పాటు బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రిపేర్ అయి సివిల్ పోలీసు ఉద్యోగం సాధించాను. మాలాంటి పేద విద్యార్థులకు ఈ సెంటర్లు ఎంతో ప్రయోజకరంగా మారాయి.

**- కస్తాల రాహుల్, ఎంపికైన అభ్యర్థి, మావల, ఆదిలాబాద్ జిల్లా**

# కాంగ్రెస్‌లో సీట్ల పంచాయితీ

- గాంధీభవన్ ఎదుట ఆదిలాబాద్ నియోజకవర్గ నాయకుల ధర్నా
- 'కంది'కి టికెట్ ఇవ్వద్దంటూ ప్రత్యర్థివర్గం నిరసన
- ఆయనకు ఇస్తే గెలిపించబోమని స్పష్టం
- జెండామోసిన వారికే టికెటివ్వాలి: డీసీసీ అధ్యక్షుడు
- అయోమయంలో కార్యకర్తలు




గాంధీభవన్ ఎదుటు నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్, అక్టోబర్ 7 ( నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తీవ్రమైంది. డీసీసీ అధ్యక్షుడు సాజీద్‌ఖాన్, మరో నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి మధ్య కొన్ని రోజులుగా వర్గపోరు జరుగు తుంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో డీసీసీ అధ్యక్షుడు సాజీద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డి పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నారు. వీరితో పాటు కంది శ్రీనివాస్ రెడ్డి సైతం టికెట్ తనకే వస్తుందనే ధీమాతో ఉన్నారు. అయితే కంది శ్రీనివాస్ రెడ్డి ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగి ఉన్నాడని, చాలారోజులు బీజేపీలో ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కాంగ్రెస్‌లో చేరాడని శ్రేణులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఆయనకు టికెట్ ఇవ్వదంటూ డీసీసీ అధ్యక్షుడు సాజీద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండే అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన సమావేశంలో ఇరు వర్గాల మధ్య గొడవ కూడా జరిగింది. పార్టీ పిలుపు నిర్వహించే కార్యక్రమాలను ఇరువర్గాలు వేర్వేరుగా చేస్తున్నారు.

### గాంధీ భవన్ ముందు ఆందోళన

ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ పంచాయతీ హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు చేరింది. కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వద్దంటూ నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు వాహనాల్లో హైదరాబాద్‌కు బయదేరారు. గాంధీభవన్ ఎదుట ప్లకార్డులతో ఆందోళన నిర్వహించారు. 15 సంవత్సరాలుగా పార్టీ జెండా మోస్తున్నవారిని కాదని ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ప్యారాచ్యూట్ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ ఇవ్వద్దన్నారు. ఆయనకు టికెట్ ఇస్తే పనిచేసే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఆదిలాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వ్యక్తిని పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తే కాంగ్రెస్ ఓడిపోతుందని డీసీసీ అధ్యక్షుడు తెలిపారు. పార్టీ జెండా మోసిన వారిని అధిష్టానం గుర్తించాలన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్గపోరుతో తీవ్రంగా మారడంతో కార్యకర్తల్లో దిక్కుతోచని పరిస్థితి నెలకొన్నది.

## ఇక బీరవెల్లి మండలం

సారంగాపూర్, సెప్టెంబర్ 7: బీరవెల్లి కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీరవెల్లి కేంద్రంగా ప్యారమూర్, వంజర్, తాండ్ర(జీ), వైకుంఠపూర్, కంకెట, మల్లక్‌చించోలి, జెవుళి, కాల్వ గ్రామాలను కలిపి కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జా రీ చేసింది. ఈ గ్రామాలు ఇప్పటివరకు సారంగాపూర్ మండలంలో ఉండేవి. వారు వివిధ పనుల కోసం సారంగాపూర్‌కు వెళ్లేందుకు దూ రభారంతో ఇబ్బందులు పడేవారు. తమ గ్రామాలకు సమీపంగా మండల కేంద్రం ఏర్పాటు కావడంతో కష్టాలు తీరినట్లేనని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి ఐకేరెడ్డి, ఎమ్మెల్యే విఠ ల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ అట్ల మహిపాల్‌రె డ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్తపెల్లి మాధవరావు, సర్పం చ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు కరుణాసా గర్ రెడ్డి, శేఖర్, భూమారెడ్డి, రాజు మంత్రి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## మెండపల్లిలో ఫుడ్ పాయిజన్

ఇంద్రవెల్లి, అక్టోబర్7 : మెండపల్లి గ్రామంలో 70 మంది ఫుడ్ పాయిజన్‌తో శనివారం అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ముండే బా లీరాం ఇంట్లో ఈ నెల 5న పెత్రమాసం భోజనాలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు బంధువులను ఆహ్వానించారు. భోజనాలు చేసిన గ్రామస్తులు శుక్రవారం సాయంత్రం పలువురు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురికావడంతో 108కు సమాచారం అందిం చా రు. దీంతో సిబ్బంది అక్కడికి చేరుకొని కొంతమందిని జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించగా, మరికొందరిని ఇంద్రవెల్లి పీహెచ్‌సీకి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారులతో పాటు డివిజన్, మండల వైద్యాధికారులు గ్రామాన్ని సందర్శించి శిబిరం ఏర్పాటు చేసి బాధితులకు వైద్యం అందించారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

PLOT FOR SALE



★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677